# ఆలోచనలో... ఆమె

వి. శాంతిప్రబోధ



కథలు

# ఆలోచనలో... ఆమె

## వి.శాంతిప్రబోధ

Copy Rights @ Writer

ప్రచురణ : సాహితీ సాధన

మొదటి ముద్రణ : డిసెంబర్, 2018

కవర్‌పేజీ ఆర్టిస్ట్ : సత్య బిరుదరాజు, 97013 83438

డీటీపీ, బుక్‌మేకింగ్, కవర్‌పేజీ డిజైన్ : కరుణ, 90102 01880

ముద్రణ : నవ్య ప్రింటర్స్, హైదరాబాద్, 98490 05343

**రచయిత్రి చిరునామా**

వి.శాంతిప్రబోధ
ఇంటి నెం: 3-6-69/402,
వెంకటరామా టవర్స్, స్కైలైన్ సెంటర్,
బషీర్‌బాగ్, హైదరాబాద్ - 500 029.
సెల్: 98667 03223

**ప్రతులకు**

నవోదయ పబ్లిషింగ్ హౌస్, కాచిగూడ, హైదరాబాద్
నవచేతన పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు
నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు
ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు
విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు
అన్ని ప్రధాన పుస్తకాల షాపుల్లో..
For e-book : www.kinige.com

వెల : **రూ. 150/-**

# కథాక్రమం


1. దారి చూపిన ఒంటరి నక్షత్రం 17
2. అమ్మా ! వెలుతురు కెరటం నీ సువర్ణ 27
3. పగిలిన కలల్లోంచి మొలకెత్తిన అంకురం 39
4. ఉరికొయ్యకేలాడుతూ.. 46
5. ఎందుకు ? 53
6. దీపం ఆరకముందే చక్కబెట్టుకో 63
7. బిజిలీ... బుజ్జి... బిడ్డ 71
8. ఆలోచించడం మొదలుపెట్టాక 77
9. తనదాకా వస్తే... 83
10. మా నాయనమ్మ 95
11. ఆడపని మగపని 105
12. పొడుస్తున్న పొద్దు 110
13. జీవన పోరాటంలో... 117
14. తొలగిన మేఘం 122
15. పదునెక్కాల్సిన చైతన్యం 128
16. శిలలోని జల 141
17. చీకటి కోణం 150
18. అతివ ఆదిశక్తిగా మారినవేళ 155
19. రేపటి రాగిణి 161
20. తేలియాడే మేఘాల్లో తనూజ 167

# దారిచూపిన ఒంటరి నక్షత్రం

**ఒ**కే ఒక్క నక్షత్రం ఆయుధంగా నా యుద్ధం మొదలయింది.

ఇప్పుడు నా వెనుక పెద్ద సైన్యం వేలు లక్షల సంతకాలతో. రోజు రోజుకు నాకు మద్దతు తెలిపే సైన్యం పెరిగిపోతోంది. నేను విజయం అందుకోవాలని ప్రపంచం నలుమూలల ఉన్న భారతీయుల నుండి మెయిల్స్, మెసేజ్‌లు... కొందరయితే ఏకంగా ఫోన్ చేస్తున్నారు. ఒక సామాన్యురాలికి ఇంత స్పందనా?!

అనూహ్యంగా...

ఇదంతా చూస్తుంటే చాలా ఆశ్చర్యం, ఆనందం, ఉద్వేగం కలగాపులగంగా... నా కూతురి కళ్లల్లో దీపాలు వెలిగించగలనన్న నమ్మకం నాలో మరింత బలాన్ని పెంచుతూ... బహుశా ఈ సమస్య నా ఒక్కదానికే కాదు. చాలా మంది ప్రధానమైనదిగా భావించడం వల్లనేమో...

ఈ ప్రపంచంలో నేనొక్కదాన్నే కాదు, నాలాంటి సమస్యలు ఎంతోమంది స్త్రీలు ఎదుర్కొంటున్నారని ఇప్పుడర్థమవుతోంది. అందుకేనేమో మార్పు కోసం వేసే నా అడుగులకు తోడుగా అడుగేస్తూ... బాసటగా నిలుస్తూ... నాలో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తూ ఉన్నారని ఆలోచిస్తూ ఆరిన బట్టల్ని మడతపెడుతోంది గాయత్రి.

కానీ ఆ పోలీస్ ఆఫీసర్ ఎంత రూడ్‌గా మాట్లాడాడు. భాష భరించలేనిదిగా... ఛీ... ఛీ... ఎంత అసహ్యంగా మాట్లాడాడు. సమస్యని అర్థం చేసుకోకుండా... చదువుకున్న వాళ్ళు కూడా సంస్కారం లేకుండా అసభ్యంగా మాట్లాడతారా...? మడతపెట్టిన బట్టలు సర్దుతూ... అప్పటికి ఎన్నోసార్లు వేసుకున్న ప్రశ్నే అయినా మళ్లీ మళ్లీ ఆమెలో తొంగిచూస్తూ.

హు... అలాంటి వాళ్లను తలుచుకుని టైం వేస్ట్ చేసుకోవడం, బుర్రని పాడు చేసుకోవడం ఎందుకు అని వెళ్లి సోఫాలో కూర్చుంది. ఎదురుగా ఉన్న టీపాయ్‌పై

గమన కోసం కొన్న లాప్‌టాప్ కనిపించడంతో మెయిల్ చెక్ చేద్దామనుకుంటూ లేచి లాప్‌టాప్ అందుకుంది గాయత్రి. శని, ఆదివారాలు డాన్స్ క్లాస్ పిల్లలతో సరిపోతుంది. మిగతా రోజుల్లో అయితే సాయంత్రాలు మాత్రమే వస్తారు. పనుల్లో పడి రెండు రోజులుగా మెయిల్ చెక్ చేసుకోలేదు. మొన్నటివరకూ ఫోన్ వాడడమే కానీ మెయిల్, వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా జోలికి వెళ్లేది కాదు. అలాంటిది ఇప్పుడు బాగా వినియోగిస్తున్నా... అవసరం అన్నీ నేర్పిస్తుందేమో, అలవాటు చేస్తుందేమో... అనుకుంటూ మెయిల్ బాక్స్ తెరిచింది.

సంగీత కార్లేకర్ మెయిల్. ఓ... మొన్ననగా పంపితే తననుండి రిప్లై లేదని ఈ రోజు ఫోన్ చేసిందన్నమాట. కొన్ని నిమిషాల క్రితం మాట్లాడిన మహిళ మాటలే గుర్తొస్తున్నాయి గాయత్రికి.

వెంటనే అసలు ఇలాంటి ఆడవాళ్లు ఉంటారా? అనే సందేహం మొలిచి ఆశ్చర్యంతో ఆమె మెయిల్ చూస్తోంది కానీ ఆవిడ మాటలే చెవుల్లో...

నిజంగా ఆవిడకి ఎంత ధైర్యం, ఎంత తెగింపు, ఎంత ఆత్మవిశ్వాసం? సమాజం నుండి వచ్చే సవాళ్ళను ఎదుర్కొనే తెగువ, గుండె నిబ్బరం?! అవి లేకపోతే ఆమె అంత పెద్ద నిర్ణయం తీసుకోగలిగేదా...?! లేకపోతే పెళ్లి కాకుండా బిడ్డను కని పెంచడమే కాకుండా, ఆ బిడ్డ తండ్రి పేరు ప్రపంచానికి చెప్పాల్సిన అవసరం లేదంటుందా! ఆమె మాటలు వినగానే ఆ ధోరణి కొంచెం అతిగాను, అరిగించుకోవడం కొంచెం కష్టంగానూ అనిపించినా ఆలోచిస్తుంటే బాగున్నట్లుగా కూడా తోచింది గాయత్రికి. ఎలాంటి సంకోచాలు, సందిగ్ధాలు లేకుండా తనకి కావలసింది తాను అందుకోవాలనుకునే సంగీత కార్లేకర్ తత్వం చాలా వింతగా, కొత్తగా విస్మయపరిచింది.

“అమ్మా ఏమాలోచిస్తున్నావ్? నేనొచ్చి లైట్ వేసినా నీవు గమనించనే లేదు” కూతురి ప్రశ్న.

చిన్నగా నవ్వేసి “అమ్ములూ ఆవిడకెంత ధైర్యం....” అంది అనాలోచితంగా.

“ఎవరికమ్మా! ఏమీ చెప్పకుండా నాకెలా అర్థమవుతుంది” షూ లేస్ విప్పుతూ అంది గమన.

“ఓ... అవును కదూ. హు...” చిన్నగా తనను తాను మొట్టికాయ వేసుకొని “సంగీతా కార్లేకర్ అనే ఆవిడ ఢిల్లీలో ఉంటోందంట. ఇంతకుముందే ఫోన్ చేసింది” అంటూ ఎండకోసం బయపెట్టిన ఇండోర్ ప్లాంట్‌ని తెచ్చి హాల్లో ఓ మూలగా పెట్టింది.

“ఓ... అయితే?” తన పని ఆపి తల్లికేసి చూస్తూ గమన.

“ఆవిడ పెళ్లి కాకుండానే తల్లి అయిందట. కొడుకు పుట్టాడట. బర్త్ సర్టిఫికెట్ కోసం తండ్రి పేరు అడిగారట. నేను అవివాహితను. నా బిడ్డకి తండ్రి లేదని చెప్తే, ఆ బిడ్డకు గార్డియన్‌గా లీగల్ సర్టిఫికెట్ కావాలన్నారట.”

# పగిలిన కలల్లోంచి... మొలకెత్తిన అంకురం

**"ఓ** సారూ.. నీ బాంచెన్.. నీ కాల్మొక్త... సారూ..., నా బిడ్డల కాయిదాలివ్వు సారూ..." అంటూ హెడ్మాస్టర్ రామానుజం కాళ్లకు చుట్టుకుపోయినదల్లా తల కొద్దిగా లేపి, కుడిచేత్తో కాలును తాకి మొక్కుతూ బతిమాలుతోంది పెంటమ్మ.

"చట్... చెప్తే నీగ్గాదానే..? పాడిందే పాట పాసుపండ్ల దాసరీ అన్నట్టు... ఊకె... నడు... నడ్.." మొహం చిట్లించి కాలు విదిలించుకుంటూ ఒక్క కసురు కసిరాడు రామానుజం. అతనలా కదిలినప్పుడు మెడలో వెండితో చుట్టి వెండి తొడుగులు ఉన్న కుంకుడు గింజంత రుద్రాక్షలమాల చొక్కాలోనుండి అలా తొంగిచూసి మళ్లీ తన స్థానానికి చేరుతుండగా... ఆమె వెనక్కి పడిపోయింది. ఆమెకేసి కంపరంగా చూశాడు అతను.

బిక్క చచ్చిపోయిన ఆమె లేచి గొంతుక్కూర్చుంది. కొంగు దులిపింది. ఆ చీర కొంగుతోనే చెంపకు అంటుకున్న అతని కాళ్ల దుమ్ము తుడుచుకుంది. ఆ మొహంలో అలసట. తీవ్రమైన అలసటలోంచి ఆ కళ్లలో కనిపించే పట్టుదల. కళ్లచుట్టూ ఉన్న నల్లటి వలయాలు, పోషణలేని శరీరం ఆమె వంటి రంగుని మరింత గాఢంగా మారుస్తూ... తైల సంస్కారం లేని జుట్టు చీకేసిన తాటిటెంకకు మట్టి అంటిన పీచులా..

"నడు... ఆవలికి నడు" చుర చురా ఆమెనే చూస్తూ మళ్లీ అన్నాడు రామానుజం తన సీటులో కూర్చుంటూ... అంతలో పద్మా టీచర్ లోనకొచ్చారు.

"అమ్మా టీచరమ్మా... నువ్వన్న జర జెప్పమ్మా... పెద్దసారుకు. నా బిడ్డల బతుకు నా బతుకోలె బండలు కాకుంట సూడమ్మ" పద్మకేసి తిరిగి ఆమె కాళ్లు పట్టుకోబోతూ పెంటమ్మ.

"అయ్యో గిదేందమ్మా... లెవ్వు లే... గిట్ల కాళ్లు పట్టుడేంది బడిల.." కంగారు పడి అయోమయంగా హెడ్మాస్టారు కేసి చూసింది పద్మ.

తన డాబు దర్పం ప్రదర్శిస్తూ గొప్పగా కబుర్లు చెప్పే హెడ్మాస్టరు సారు, ఈ రోజేంటో చాలా చిరాగ్గా ఉన్నాడు మనసులో అనుకుంటున్న ఆమె ఆలోచనలకు అంతరాయం కల్పిస్తూ "దీని కిరి కిరితోటి తల బొప్పి కడ్తాంది. ఆలుమగల పంచాయితీ ఇంటికాడ జూస్కోక.... హూ... కరువమంటే కప్పకు కోపం, ఇడువమంటే పాముక్కోపమయిపాయే" రామానుజం నసుగుడు చెవిలో పడింది.

ఇదివరకు పిల్లల టిసి కోసం ఆమె వచ్చింది. ఆ పిల్లల తండ్రి ఇవ్వవద్దన్నాడని హెడ్మాస్టర్ ఇవ్వలేదు. అందుకే వచ్చినట్టుంది అనుకుని "సమస్యేంది సార్" ఆయన ముందున్న కుర్చీలో కూర్చుంటూ ఏమీ ఎరగనట్లుగానే అడిగింది పద్మ టీచర్.

"ఇదొచ్చి పిల్లల టి.సి అడుగుతది. దీని మొగడచ్చి ఇవ్వొద్దంటడు. ఏం జెయ్యాలె చెప్పండి...? ముందుకుపోతే నుయ్యి. ఎన్కకు బోతే గొయ్యి" ఏదో పెద్ద కష్టం వచ్చినట్టు నుదుటి మీద కొట్టుకుంటూ అన్నాడు హెడ్మాస్టర్. నొసలు చిట్లించి కుడి చేతితో బొటనవేలు చూపుడు వేళ్ల మధ్య అదిమి నొసట్లో వొత్తుకుని ఒక్క క్షణం ఆగి ఏదో గుర్తొచ్చినట్లు తల ఎత్తాడు. ఆ వెంటనే బెల్ నొక్కాడు రామానుజం.

"సార్ పిలిచిన్రా" అంటూ క్షణంలో ప్రత్యక్షమయ్యాడు అటెండరు సాయిలు. "పో... పోయి చాయ్ త్యా పో" అంటూ అతనికి పురమాయించాడు.

"సారూ... గిదేం మంచిగ లే... సారూ... పురాగ ఆనికెల్లే మాటాడవడ్తివి... ఆడు నీకు పాలు బోత్తాన్నడనే గద..?" అక్కసుగా అంది పెంటవ్వ. తానున్న దగ్గర నుండి పిసరంతైనా కదలకుండా హెడ్మాస్టారు కళ్లలోకి సూటిగా చూస్తూ.... ఆమె చూపులో చూపు కలపలేక తలదించుకుని టేబుల్‌పై ఉన్న హాజరు పట్టీలో తలదూర్చాడు.

* * *

పెంటమ్మ, నర్సయ్యలది అన్యోన్యమైన సంసారమే. డ్వాక్రా గ్రూపులో లోన్ తీసుకుని మొదట ఒక బర్రెని కొన్నారు. ఏడాదికొకటి చొప్పున కొనుక్కుంటూ పోయారు. పాలిచ్చేవాటిని ఉంచుకుంటూ వట్టిపోయిన వాటిని అమ్మేస్తూ, దూడలని కన్నబిడ్డల్లాగే సాకుతూ ఉండేవారు. రైతుల పొలాల్లో వాళ్లనడిగి వీళ్లనడిగి గట్లమ్మట గడ్డి కోసుకురావడం, కుడితి పెట్టడం, సమయానికి మేతవేయడం, బజారు నల్లా నుండి నీళ్లు మోసుకొచ్చి గాబులు నింపి బర్లను కడగడం వంటి పనులన్నీ చేసేది పెంటమ్మ. ఒక బర్రె పాలు ఆమె పిండితే మిగతా బర్రెల పాలు నర్సయ్య పిండేవాడు. పెంటమ్మే బర్లను కాసేది. సెలవు రోజుల్లో పిల్లలు తోలుకుపోయి వాటిని మేపుకొచ్చేవాళ్లు.

నర్సయ్య పాలను పొరుగున ఉన్న పట్నంలో ఇళ్లకు వాడుకం పెట్టుకొని పోసి వచ్చేవాడు. నర్సయ్య ఊరి బడిలో చదువు చెప్పే పంతుళ్లందరూ పట్నంలోనే

# దీపం ఆరకముందే చక్కదిద్దుకో...

**మొ**బైల్ ఫోన్ మళ్లీ మళ్లీ మోగుతోంది. ఆ చప్పుడికి మెలకువ వచ్చిన సులేఖ అబ్బ అప్పుడే తెల్లారిపోయిందా అనుకుంటూ మూసుకుపోతున్న కళ్లని విప్పార్చే ప్రయత్నం చేస్తోంది. ఆమె కళ్లు విడివడడం లేదు. కళ్లు బరువుగా మూసుకుపోతున్నాయి. రాత్రి ఒంటి గంట వరకూ కంప్యూటర్‌లో పనిచేసుకుంటూ ఉంది.

నిద్ర మధ్యలో లేచిన అత్తగారు రేపు ఆదివారమే కదా! పడుకోమ్మా సులేఖా అంటూ కేకేసేవరకు సమయమే చూసుకోలేదు. పూనాలో ఈ మధ్యే ఉద్యోగంలో చేరిన ఆమె కొడుకు సుబోధ్ వీకెండ్ అని నిన్న ఉదయం వచ్చాడు. వాడు గ్రాఫిక్స్ చేసుకుంటుంటే తానూ పనిలో పడిపోయింది. నిద్ర చాలలేదు. కళ్లు మండుతున్నాయి. రెప్పలు మూసుకుపోతుంటే అలాగే చేత్తో తడిమి ఫోన్ అందుకుంది సులేఖ.

అవతల నుండి హలో అని అపరిచిత కంఠం. మగవారిది.

"హలో ఎవరూ.." అడిగింది.

కొద్ది క్షణాలు మౌనం తర్వాత "హలో ఎవరండీ... ఏమీ వినిపించడం లేదు" చెప్పింది సులేఖ.

"మీరెవరు?" అవతల్నుంచి ప్రశ్న.

"అదేంటి నన్నడుగుతున్నారు ? ఫోన్ చేసింది మీరు. ఎవరికి చేశారసలు?" తెల్లబోయిన ఆమె నిద్రమత్తు వదులుతుండగా.

"నీకే"

ఏకవచన ప్రయోగం గుర్తించినా "నాకా..? అసలు మీరెవరు?" అవతలి నుండి సమాధానం లేదు.

"నాన్చుడు ఆపి ఎవరో చెప్పండి" కొంచెం విసుగు ధ్వనింపజేస్తూ అని మండుతున్న కళ్లు మూసుకుంది.

"నీ ఫ్రెండ్‌ని" నొక్కి పలుకుతూ అవతలనుండి.

"నా ఫ్రెండా..." ప్రశ్నార్థకంగా నొక్కి పలికింది. ఎవరో తెలియడం లేదు. మైండ్ వేగంగా పరుగు పెడుతోంది ఆ గొంతుని గుర్తించడానికి. తెలియడం లేదు. ఎప్పుడూ ఆ గొంతు విన్న గుర్తు లేదు.

"ఎవరో చెప్పకుండా ఏంటయ్యా నీ నస..." విసుగుతో కసిరింది.

"నేనా... నా పేరు... ఊ.. రాజు. నీతో స్నేహం చేద్దామని..." నసుగుతూ.

మొదటినుండి చూస్తోంది అతని ఏకవచన ప్రయోగం. ఫ్రెండ్ నంటూ ముక్కూ మొహం తెలియని వీడెవడ్రా బాబూ పొద్దున్న పొద్దున్న అనుకుంటూ "ఎవరో తెలియకుండా ఎవడు బడితే వాడితో నేనట్లా స్నేహం చేస్తానయ్యా...? ముందు పెట్టెయ్యి ఫోను" గద్దించి లైన్ కట్ చేసింది.

మళ్లీ మళ్లీ రింగవుతూనే ఉంది అదే నంబరు నుండి. అప్పటి వరకూ బద్ధకంగా బెడ్‌పై అటూ ఇటూ పొర్లుతున్న సులేఖ టైం చూసింది. ఉదయం 6.15. ఇక పడుకున్నా నిద్ర పట్టదు అనుకుంటూ రెండు రోజుల్లో పంపాల్సిన సెమినార్ పేపర్ గురించి ఆలోచిస్తోంది. కొద్ది క్షణాలు అలా పడక మీదే దొర్లి లేచింది. జుట్టుని బ్రష్ చేసి రబ్బర్ బ్యాడ్ బిగించింది. కప్పుకున్న బ్లాంకెట్ మడతపెట్టి బెడ్‌పై దుప్పటి సరి చేస్తోంటే ఫోన్ మళ్లీ రింగవుతోంది. చూసింది అదే నంబరు నుండి. కాల్ తీసుకోలేదు. అలా మోగుతూనే ఉంది. చివరికి విసుగొచ్చి "ఎవరయ్యా నువ్వు. పనీ పాటా లేదా.." గట్టిగానే కసిరింది.

"నీతో స్నేహం చేస్తానంటే అట్లా కసురుతావేం డియర్?" కమాండింగ్‌గా అని "నీ మనసులో మాట పంచుకోవడానికి నీకు నేనున్నా..." కొంచెం గుసగుసగా అవతల నుండి. సర్రున పొంగుకొచ్చే కోపాన్ని తమాయించుకుంటూ "నాకా అవసరం లేదు" అంటూ లైన్ కట్ చేసింది. మళ్లీ రెండు మూడుసార్లు మొబైల్ మోగి ఆగిపోయింది. ఆ వెంటనే మెసేజ్. ఆ నంబరు నుండే. "ఎప్పుడయినా అవుసరం రావచ్చు. నీకు నేనున్నా. మర్చిపోకు" అంటూ పని పాటా లేని వెధవలు. ఏదో ఒక నంబరుకి ఫోన్ చేసి స్నేహం చేయమని వేధించడం, ఆడపిల్లల్ని ప్రేమ పేరుతో మోసగించడం ఎక్కువయిపోతోంది. మనసులోనే తిట్టుకుంది. ఆ తర్వాత ఉదయం పనుల్లోనూ, ఆదివారపు ప్రత్యేక పనులలోను బిజీగా ఉండడంతో ఆ విషయమే మరచిపోయింది సులేఖ.

సాయంత్రం మార్కెట్లో కూరగాయలు బేరం చేస్తుండగా మోగింది ఫోన్. ఎవరిదో ఫోన్ నంబర్ చూడకుండానే హలో అంది. అవతల నుండి అదే గొంతు. వుదయం వచ్చిన కాల్స్ మదిలో మెదిలాయి.

# తనదాకా వస్తే...

**"హు**.." విసురుగా కాలేజ్ బాగ్ సోఫాలో గిరాటేసి వెక్కిళ్లు పెడుతూ వాష్‌బేసిన్‌కేసి విసురుగా అడుగులేసింది శ్వేత.

వార్తలు చూస్తున్న పవన్ టీవీ వాల్యూం తగ్గిస్తూ ఒకచూపు కూతురు వైపు విసిరాడు. చాలా చికాకుగా ఉన్నట్టనిపించిందతనికి. దృష్టి వార్తలవైపు నుంచి మరల్చకుండానే "ఎవరి మీదే నీ ధుమధుమలు... చిటపటలు... యావైంది?" అడిగాడు.

తండ్రి పలకరింపుతో శ్వేత వెక్కిళ్లు పెడ్తూ వాష్బేసిన్ దగ్గరున్న సబ్బు అందుకుంది. వంటగదిలో ఉన్న గిరిజ ఏమయిందంటూ చీర కొంగుతో చేతులు తుడుచుకుంటూ వడివడిగా హాల్లోకి వచ్చింది.

తల్లిని చూడగానే అప్పటివరకూ అదిమిపెట్టిన బాధ బళ్లున పెల్లుబికింది. సబ్బు చేతులతోనే తల్లిని పట్టుకుని భోరుమంది వాళ్ల గారాలపట్టి శ్వేత.

ఏమైందో అర్థంకాక పవన్, గిరిజల్లో కంగారు. అయోమయంగా ఒకరి మొహాలొకరు చూసుకుంటూ..

ఎలా చెప్పాలో తెలియక సతమతమవుతూన్న శ్వేత కళ్లలో ఊటబావుల్లా నీళ్లూరుతూ..

తల్లిని వదిలి మొహాన్ని సబ్బుతో మళ్లీ మళ్లీ కడుగుతోంది. కుడి బుగ్గను రాసి రాసి కడిగింది. కందగడ్డలా మారిన మొహాన్ని చున్నీతో తుడిచిన చోటే తుడుస్తోంది. వెక్కిళ్లు మాత్రం ఆగలేదు. ఛీఛీ... ఈ బుగ్గ... కత్తితో చెక్కెయ్యాలనిపిస్తోంది. కాసేపు కాలం వెనక్కి వెళ్లిపోతే... మనసులోనే అనుకుందామె.

ఏమయిందో అర్థంకాని పవన్ కుర్చీలోంచి లేచి వచ్చి "ఏంట్రా తల్లి... ఏమైందిరా.." అనునయంగా అని, మళ్లీ తానే "ఏ విషయం చెప్పకుండా అలా

ఏడిస్తే ఎలా తల్లీ...” అంటూ భుజంపై చేయి వేసి తనవైపు తిప్పి కూతురి మొహంలోని భావాలు చదవడానికి ప్రయత్నిస్తున్నాడు.

“ముందా వెక్కిళ్లు ఆపి అసలు విషయం ఏంటో చెప్పేదువు...” కొంచెం విసుగ్గాను కటువుగాను అంది గిరిజ.

“వాడు... వాడు... ఇక్కడ. ఛీ ఛీ... ఇది కోసెయ్యాలనిపిస్తోంది.” పొంగు కొస్తున్న ఏడుపుతో గొంతు పూడుకుపోతుండగా మొహాన్ని వికారంగా పెట్టి బుగ్గను చూపింది శ్వేత.

“కోసెయ్యడవేంటే..?” కంగారుగా అంటున్న గిరిజ మాటల్ని అడ్డుకొంటూ,

“వాడా... ? ఎవడే వాడు?” జారుతున్న లుంగీ పైకిలాక్కుంటూ రంకెలేస్తూ అడుగు ముందుకేసిన పవన్ కాలు పక్కనున్న టీపాయ్ కాలికి తగలడంతో అబ్బా అంటూ సోఫాలో కూలబడ్డాడు.

ఏమైందన్నట్టుగా తండ్రివైపు ఓసారి చూసి “ఏమో.. ఎవడో.. నాకేం తెల్సు? నేను తలొంచుకుని వస్తోంటే నా పక్కగా మోటార్ బైక్‌పై దూసుకొచ్చాడు. బుగ్గమీద ముద్దు పెట్టి... ఎంత వేగంగా వచ్చాడో అంతే వేగంగా పోయాడు. ఆ వెనకే మరో బండిపై ఇద్దరు చప్పట్లు చరుస్తూ... ఏవో బూతుమాటలు అంటూ... నవ్వులు... ఈలలు” ఆ దృశ్యం కళ్లముందు మెదిలి కంపరం కలిగిస్తోంటే.. బాదాంపండు రంగులోకి మారిన బుగ్గను మళ్లీ చున్నీతో తుడుస్తూనే చెప్తూ వెక్కుతూన్న శ్వేత.

“హా..” నోరెళ్లబెట్టాడు. కొన్ని క్షణాలు ఊపిరి ఆగిపోయినట్లనిపించి ఛాతీ ఒత్తుకున్నాడు పవన్.

“ఆ... అవునా..! ఎవడే... ఆ అప్రాచ్యపు వెధవ? ఆ చెండాలుడికి నువ్వే దొరికావా...? వాడి జిమ్మడ. వాడి చేతులు పడిపోనూ, నోరు పడిపోనూ” గిరిజ శాపనార్థాలకు అనుగుణంగా ఆమె చేతులు శరీరం కదులుతూ.

“ఎవడే... ఎట్లా ఉన్నాడే వాడు” లేచి కాళ్లకడ్డం పడ్తున్న లుంగీ పైకి కడుతూ ఆందోళన, ఆవేశం నిండిన స్వరంతో పవన్.

“ఏమో.. నాకేం తెల్సు... తలొంచుకుని నా దారిన నేను వస్తున్నా” మొహం చిట్లించిన శ్వేత కళ్లు తుడుచుకుంటూ.

“అసలు వాడిని కాదు నిన్ననాలే... ఆ మాత్రం గమనించొద్దా...” గద్దించి మళ్లీ తానే, “అయినా, నీకెన్నిసార్లు చెప్పాను. ఊళ్లోకొచ్చే బస్సుకి రమ్మని?” అసహనంతో కూతురిపై అరిచాడు.

“ఆకు ఎగిరి ముల్లు మీద పడ్డా, ముల్లు వచ్చి ఆకు మీద పడ్డా చిరిగేది ఆకే...” గొణుక్కుంటూన్న తండ్రికేసి చిత్కారంగా చూస్తూ.

# ఆడపని - మగపని

"**అ**మ్మా... అమ్మా..." అంటూ బాల్కనీలోంచి ఎనిమిదేళ్ల సహజ అరుపులు.

"తొందరగా రా" పరుగు పరుగున వంట గదిలోకి వచ్చి తల్లి చేయి పట్టి లాగుతూ.

"స్నానం చేయకుండా ఏమిటే నీ గొడవ?, కానీ... త్వరగా తయారవు స్కూల్ బస్సు వచ్చే టైం అవుతోంది" అంది సహజ తల్లి రోహిణి.

"సరేలేగాని ముందు నువ్విటురా నీకు ఒకటి చూపించాలి..." అంటూ తల్లిని లాక్కెల్లడానికి ప్రయత్నిస్తూ సహజ.

"ఆ... నాకేం పనిలేదనుకొన్నావా...! పొయ్యిమీద పాలు ఉన్నాయ్. ఓవైపు బెండకాయ వేపుడు మాడిపోతుంది" కొంచెం విసుగ్గా అని, ఒక క్షణం ఆగి అసలు విషయం ఏమిటో చెప్పు అంది రోహిణి. కూతురు చేయి విడిపించుకోవడానికి యత్నిస్తూ... ఏదైనా ఒకటి అనుకుందంటే వదలదు ఈ పిల్ల అని మనసులో అనుకొంది రోహిణి.

"అమ్మా అటు చూడు" తల్లి మాటల్ని పట్టించుకోకుండా బాల్కనీలోకి లాక్కెల్లిన సహజ.

అపురూప దృశ్యం అసలెప్పుడూ ఊహించనిది. మొన్నటివరకూ ఆడ పిచ్చుక వెంట గింగిర్లు కొట్టిన మగపిచ్చుక ఇప్పుడు దానితో జతకట్టిన ఆడపిచ్చుక. ఆ ఇంటి బాల్కనీ వెంటిలేటర్‌లో ఆ జంట ఇల్లు కట్టుకొని ఓ ఇంటి వాళ్లు కావాలన్న ప్రయత్నం ఈ మధ్య ఆరంభించాయి. ఎక్కడెక్కడి నుండో ఎండు గడ్డి ముక్కున కరచుకొచ్చి తమకొక ఇంటిని ఏర్పరచుకున్నై. ఉన్న ఇరుకైన జాగాలో తమకనువుగా మలచుకుంది ఆ జంట.

వెధవ పిచ్చుకలు. ఇల్లు ఇప్పుడే శుభ్రం చేశానా అప్పుడే మళ్లీ చెత్త పడేశాయి అని తిట్టుకుంటూ ఆ ఇంటి ఇల్లాలు రోహిణి... వెంటిలేటర్‌కి ఉన్న రెండు అద్దాల

మధ్య ఉన్న సన్నని ప్రదేశంలో ఉన్న ఆ గూడు తీయడం కాస్త కష్టమే అయినా ఆదివారమో లేదా తనకి వాటి చెత్తతో విసుగువచ్చినప్పుడో ఆ గూడు తీసేసింది. అలా నాలుగైదుసార్లు తీసినా మళ్లీ అక్కడే గూడు... పట్టువదలని విక్రమార్కుడిలా.. అవి.

అయ్యో... వాటినలా ఉండనీ రోహిణీ పాపం అవీ బతకాలిగా... వాటికీ ఇల్లు కావాలిగా... నిన్న మొన్నటిదాకా నీవెంత పోరేదానివి స్వంత ఇంటికోసం. మనలాగే వాటికీ గూడు కావాలిగా. వాటికీ మనిల్లు అనువైనదనిపించింది కావచ్చు. అందుకే నువు ఎన్నిసార్లు తీసినా మళ్లీ ఇక్కడే చేరుతున్నాయి. నువ్వు విసుక్కుంటున్నావని నేను అనలేదు. కానీ, నాకు వాటిని అలా చూడడం చాల ఇష్టం. వాటి కిచకిచా రావాలు వినడం మరీ ఇష్టం.

నా చిన్నప్పుడు మా తాతగారి ఇంట్లో పంట రాగానే వడ్ల కంకులు, జొన్న కంకులు జడలాగ అల్లి ఆ గుత్తుల్ని వసారో వేలాడదీసేవారు. వాటిని ఎంచక్కా ముక్కుతో ఒక్కో గింజా గిల్లుకు తినేవి. మా తాత వడ్లు గిర్నీ పట్టించుకొచ్చేవాడు. మా నాయనమ్మ, అమ్మ పనయ్యాక ఆ బస్తాల్ని గుమ్మరించి బియ్యంతో పాటు ఉన్న చిట్టు చేటతో చెరిగేసేవారు. మెరిగల్ని చేటతో నేమి ముందుకొచ్చిన మెరిగలు, మట్టిపెడ్డలు, రాళ్లూ కిందపడేలా మలిచేది. మలవగా వచ్చిన మెరిగల్ని పిచ్చుకలకి వేసేవారు. బియ్యం చెరిగినప్పుడు చిట్టులో వచ్చిన నూకల్ని వేరుచేసి వాటిని పిట్టలకి చల్లేవారు. ఆ రోజుల్లో ఇంట్లోకి కావలసినవన్నీ పండించేవారు. వాటితో ఎప్పుడూ పెసరపప్పో, మినపపప్పో, రవ్వలో ఏదో ఒకటి తయారు చేసేవారు. కొనేవారు కాదు కదా. ఇంటి చూరులో గూళ్లు పెట్టుకొని ఉన్న మా ఇంటి పిచ్చుకలే కాదు బయటనుంచి కూడా వచ్చేవి వాటిని తినడానికి. అప్పుడు వాటికి పండగే మరి. ఇంటి చూరులోంచో, వాసాలమీదో ఉన్నవల్లా చటుక్కున వచ్చి గింజల్ని నోట నింపుకొని గూట్లోకి వెళ్లి పిల్లలకు పెట్టేవి. అటు నుండి ఇటు ఎగురుతూ ఉండేవి. మా నాయనమ్మ గింజలు వేసేదిగా అందుకే అవి ఆవిడ వెంట తిరుగుతూ కన్పించేవి. వాటిని రాకుండా కట్టడి చేద్దామని అపుడప్పుడు నీలాగే మా అమ్మా ప్రయత్నించేది. కాని వాటిని ఆపడం తన వల్ల అయ్యేది కాదు. నాకు అవి మంచి నేస్తాలు. మా అమ్మనో నాన్నమ్మనో కథ చెప్పమంటే కాకిది కర్రల గూడు, పిచ్చుకది పిడకలగూడు అని మొదలుపెట్టేవారు. అసలు ఆ రోజులే వేరు. పిచ్చుకల కిచకిచ రావాలని ఇళయరాజా సంగీతంలా ఆనందించే వాడిని. మనుషుల చుట్టూ తిరుగుతూ మనతో స్నేహం చేసే పిచ్చుకలు. మన ఇళ్లలోనే గూళ్లు కట్టుకుని సహవాసం చేసే పిచ్చుకలు కనుమరుగవుతున్నై. వీనుల విందు చేసే ఆ సంగీతము వినపడడం లేదు. కాంక్రీటు కీకారణ్యంలో వాటికి చోటే కరువైంది. రసాయనాలతో పండించే పంటలు తిని సెల్‌టవర్ల సుడిగుండంలో

# అతివ ఆదిశక్తిగా మారినవేళ

"సాయవ్వా.. ఓ సాయవ్వా.." పక్కింటి పోచమ్మ.

'ఆ.. అస్తున్ననే అక్కా.. అస్తున్న" అంటూ ఆర్నెల్ల పిల్లాడ్ని చంకనేసుకుని పుస్తకాల కిట్ అందుకొంది.

"నువు జల్ది ఇంత తిని సెల్లెను తీస్కరా.." అంటూ బయటకు నడవబోయింది సాయవ్వ.

"ఓ అవ్వా.. నువ్వు బోకే.. ఉండే.. రాంగ నాకు తోవల బుగులయితది, నేను సుత గిప్పుడే నీ తోటే అస్తనే.." అంది సాయవ్వ పెద్ద కూతురు సరవ్వ.

"నేనెన్కసీరి గీ పిల్లగాండ్ల తోలుకస్త నువుబోయే పోశక్కా.." అంటూ గుడిసె బయటకొచ్చి పొచమ్మకు చెప్పింది సాయవ్వ.

"అట్లనే తీ.. జల్ది రాంరి" అంటూ పోచమ్మ వెళ్లిపోయింది.

అమ్మ ఎక్కడ తనను విడిచిపెట్టి వెళ్లిపోతుందోనన్న భయంతో గబగబా తిని బయటికొచ్చింది ఐదేళ్ల సరవ్వ.

"నడే సెల్లే" అంటూ మూడేళ్ల సక్కు చెయ్యిపట్టుకుంది.

అంతలో తూలుతూ ఏవో పిచ్చి పిచ్చిగా వాగుతూ వచ్చాడు సాయిలు.

అంతా ఇంట్లోంచి బయటికొచ్చి తలుపు పెట్టడం చూసి "యాడికి బోతున్నరు?" అంటూ తిట్లు మొదలుపెట్టాడు.

"యాడికైతే నీ కేటికి?" అంటూ అడుగు ముందుకేసింది సాయవ్వ.

"ఏడికి బోతున్నవో నాకేర్కలే..?! ఆ.. గాడ్కే గద? గా.. నాత్రి బడికాడికే గద.." ముద్ద ముద్దగా అని కొన్ని క్షణాలాగి

"సాలే.. సాలు తీ. సదినకాడికి... ఏటికి? నూ.. సదేటిది? నౌకరీ జేసేదా.. నాల్గు ముక్కలు నేర్పేదా..?" అంటూ సాయవ్వ చెయ్యి పట్టి లాగాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Alochanalo+Ame**

* * *